పత్రికాప్రకటన
02.06.2025

## మెట్రో రైల్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## జాతీయ పతాకావిష్కరణ చేసిన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) & హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి నేడు (జూన్ 02, 2025) రసూల్‌పురా మెట్రో రైల్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి కృషికి ఆయన నివాళి అర్పించారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తోందని, దేశంలో అనేక రంగాలలో నంబర్ వన్‌గా నిలిచిందని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి మరియు రాష్ట్ర పురోగతిలో మెట్రో రైల్ పాత్రను కీలకమైనదని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని గొప్ప ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న గౌరవ ముఖ్యమంత్రి సంకల్పంలో మెట్రో రైల్ కూడా కీలక భాగస్వామ్యమని ఆయన తెలిపారు. మెట్రో రైల్ ఫేజ్–2(ఎ) కి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఫేజ్– 2(బి)కి సంబంధించి డీపీఆర్ ను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపనున్నదని ఆయన వెల్లడించారు. రాబోయే మెట్రో రెండో దశ నిర్మాణం ఎన్నో సవాళ్ళతో కూడుకున్నదని, విజయవంతంగా ఈ ప్రాజెక్టును పట్టాలు ఎక్కించడానికి మెట్రో అధికారులు గట్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

హైదరాబాద్ మెట్రో రైల్ సీనియర్ అధికారులతో పాటు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---0---

**Press Release**
**02.06.2025**

# Telangana State Formation Day celebrated at Metro Rail Bhavan

## HMRL MD Mr. NVS Reddy unfurled the national flag

HMRL & HAML Managing Director Sri NVS Reddy unfurled National flag on the occasion of Telangana State Formation Day in Metro Rail Bhavan, Rasoolpura today (June 02, 2025). Recollecting the sacrifices made by the martyrs and many other people, the MD offered his salutes to all those who worked hard for the realisation of Telangana statehood.

Telangana state has been achieving remarkable progress in all sectors and has secured the number one position in various areas across the country, said Mr. NVS Reddy. He emphasized that the role of Metro Rail is crucial in the development of Hyderabad city and the state. He stated that the Detailed Project Report (DPR) for Metro Rail Phase-2(A) is already under review by the central government, and the DPR for Phase-2(B) will soon be approved by the state Government and sent to the centre.

He stated that the upcoming second phase of Metro construction comes with several challenges and urged Metro officials to work diligently to successfully execute the project.

Senior officials and employees of Hyderabad Metro Rail attended the event.

----





